పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

మోదీ ఫాసిజానికి అడ్డుకట్ట వేయాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 13 : ప్రధాని మోదీ ఫాసిజానికి అడ్డుకట్ట వేసే పోరాటాలకు సిద్ధం కావాలని న్యూడెమోక్రసీ నేతలు సాదినేని వెంకటేశ్వర్లు, ఆవునూరి మధు అన్నారు. శనివారం పట్టణంలోని ముదిరాజ్ భవనంలో పార్లమెంట్ స్థాయి పార్టీ సదస్సును నిర్వహించారు. వారు మాట్లాడుతూ రామ మందిర నిర్మాణం, పౌరసత్వం సవరణ చట్టం, ఆర్టికల్ 370 రద్దు వంటి వాటితో మైనార్టీలను కేంద్రంగా చేసుకుని దాడులు చేస్తున్నారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నేతలను అరెస్ట్‌ల పేరుతో బెదిరింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఏజెన్సీలో పోడు భూముల హక్కులకు భంగం కలుగకుండా చూడాలన్నారు. ఎన్డీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మోకాళ్ల మురళీకృష్ణను గెలిపించాలని పట్టణంలోని వివేకానందా సెంటర్ నుంచి నెహ్రూసెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు గోవర్ధన్, మామిడాల భిక్షపతి, సీతారామయ్య, గౌని ఐలయ్య, సత్యనారాయణ, శ్రీధర్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాళ్లను నిర్మించాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 13 : రాష్ట్రంలోని జిల్లా కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం మాదిగల సంక్షేమ కమ్యూనిటీ హాళ్లను నిర్మించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోండ్ర ఎల్లయ్య అన్నారు. శనివారం పట్టణంలోని కేటీఆర్ నగర్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడి, ఇల్లు లేని వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎలేందర్, బాబు, సందీప్, రాధ, సాంబయ్య, అరుణ, సుగుణ పాల్గొన్నారు.

తెరుచుకున్న చలివేంద్రాలు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

పెద్దవంగర, ఏప్రిల్ 13: మండలంలో చలివేంద్రాలు శనివారం పునఃప్రారంభమయ్యాయి. 'ప్రారంభించారు సరే నిర్వహణేది?' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో శనివారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వేసవిలో బాటసారులకు ఉపయోగపడే చలివేంద్రాలను మళ్లీ తెరిచి తాగునీరు ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ నమస్తే తెలంగాణకు కృతజ్ఞతలు తెలిపారు.

పెద్దవంగర అంబేద్కర్ చౌరస్తాలో పునఃప్రారంభమైన చలివేంద్రం, మొత్యాతండా జీపీలో..

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745. NTW-323040

PLOT FOR SALE

★వడ్డెపల్లి ఫిల్టర్‌బెడ్ సర్వీస్ రోడ్ నుండి రైల్వే గేట్ దాటిన తర్వాత సర్వీస్ రోడ్ ఆనుకొని 30 ఫీట్ల రోడ్డు కలదు. తూర్పు ఫేస్‌గల ప్లాట్ 200 గజాలు, గజానికి రూ. 20 వేలు, LRS కట్టిన ప్లాటు. సెల్: 9849624814. NTW-00

★HMDA Approved Affordable Plots for Sale Near AIIMS, Bibi Nagar, 160 to 200 Sq.yds. Contact: 6300623310, 6302061711. NT-721

ప్లాట్లు అమ్మబడును

★వరంగల్ ట్రైసిటికి హైవేలను ఆనుకొని ఉన్న మా వెంచర్లలో ప్లాట్లు తక్కువ ధరలలో అమ్మబడును. సంప్రదించవలసిన సెల్ నెం. 9701396797. NTW-323041

FLAT FOR SALE

★Ready to move: 3BHK Flats for Sale, 1900 Sft. @ Medipally Near Warangal Highway. Contact: 6300623310, 6302061711. NT-719

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, స్పర్శరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర॥ 6281476205, 9440325526 KMM_11634

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043. NTW-323227

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-311823

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326. NT-136

CHANGE OF NAME

★I, SARITHAKUMARI PABBA (Old Name), R/o. H.No. 16-4-342/5, Fort Road, Warangal District - 506002, T.S., have changed my name as GUNDA SARITHA (New Name). NTW-14370

★I, MONDRATHI RAJYALAXMI (Old Name), R/o. H.No. 19-6-247, Rangashaipet, Warangal District - 506002 T.S., have changed my name as MUNDRATHI RAJYALAXMI (New Name). NTW-14371

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565

మిగతా వారికి నో సప్లయ్

- నష్టపోతున్నామంటున్న జిల్లా మద్యం వ్యాపారులు
- ముడుపులు ఇస్తేనే కంపెనీల మద్యం దిగుమతి
- హనుమకొండ లిక్కర్ డిపో మేనేజర్ తీరుపై ఆగ్రహం

నచ్చిన వారికే మద్యం సరఫరా

మహబూబాబాద్, ఏప్రిల్ 14: జిల్లాకు మద్యం సరఫరా చేసే విషయంలో హనుమకొండలోని లిక్కర్ డిపో-1 మేనేజర్ వివక్ష చూపుతున్నారని మద్యం వ్యాపారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవి నేపథ్యంలో బీర్ల కొరత ఏర్పడగా, తనకు నచ్చిన వ్యాపారులకు మాత్రమే సప్లయ్ చేస్తూ నచ్చని వారికి సరఫరా నిలిపివేస్తున్నారని మండి పడుతున్నారు. బీర్ల సరఫరా వివరాలను ఎక్సైజ్ శాఖ వెబ్‌సైట్‌లో నమోదు చేశాకే సప్లయ్ చేయాల్సి ఉంటుంది. కానీ ఈనెల 6వ తేదీన హనుమకొండ గుండ్లసింగారంలోని లిక్కర్ డిపో మేనేజర్ నిబంధనలకు విరుద్ధంగా 100 మద్యం షాపులకు ఒక్క బీరు కూడా సరఫరా చేయలేదని మద్యం వ్యాపారులు అంటున్నారు. హైదరాబాద్ నుంచి గుండ్లసింగారం లిక్కర్ డిపోకు ఓఏబీ కంపెనీకి చెందిన మద్యం (బ్రాందీ) వాహనం రాగా దించుకోలేదు. ఆ తర్వాత మరోరోజు సియగ్రామ్స్ కంపెనీకి చెందిన ఐబీ (ఇంపీరియల్ బ్లూ) 90 ఎంఎల్ బాటిళ్లతో లారీ రాగా దింపుకోలేదు. ఎనిమిది రోజులుగా వాహన యజమానిని ఇబ్బందులకు గురిచేసినట్లు మద్యం వ్యాపారులు చెబుతున్నారు. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ, గంగారం, బయ్యారం, గార్ల, డోర్నకల్ ప్రాంతాలకు సరఫరా చేయలేదు. దీంతో ఆర్థికంగా నష్టపోయామని ఆయా ప్రాంతాల మద్యం వ్యాపారులు ఆవేదన చెందుతున్నారు. ఇదే సమయంలో మద్యం ప్రియులు చాలా మంది గుడుంబా తాగేందుకు వెళ్తున్నారని వాపోతున్నారు. లిక్కర్ డిపో మేనేజర్ తీరుతో ప్రభుత్వ ఖజానా ఆదాయానికి గండి పడుతోందని తెలుపుతున్నారు. మద్యం, బీర్ల సరఫరాపై రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారి ఇటీవల సమీక్షించి, మద్యం వ్యాపారులు నష్టపోకుండా సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ గుండ్లసింగారం మేనేజర్ ఖాతరు చేయడంలేదని మద్యం వ్యాపారులు అంటున్నారు. ఈ విషయంపై మహబూబాబాద్‌కు చెందిన కొందరు మద్యం వ్యాపారులు వరంగల్ డీసీకి ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు. డీసీ సైతం ఆదేశాలిచ్చినప్పటికీ మేనేజర్ తీరు మారలేదని వ్యాపారులు తెలుపుతున్నారు. హైదరాబాద్ నుంచి మద్యాన్ని పంపిన వివిధ కంపెనీలు ముడుపులు ఇస్తేనే ఇక్కడ దిగుమతి చేసుకుంటారని ఆరోపణలు ఉన్నాయి. ఎండాకాలం చాలామంది బీర్లు తాగేందుకే చాలామంది ఆసక్తి చూపుతారు. ఈ సమయంలో రోజువారీగా వచ్చే వారికి బీర్లను సప్లై చేయకపోతే వ్యాపారం తీవ్రంగా నష్టపోతామంటున్నారు. మేనేజర్ తీరుతో మద్యం వ్యాపారులు బెంబేలెత్తిపోతున్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న రవి

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

తొర్రూరు, ఏప్రిల్ 13 : డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెరుమాండ్ల రవి కుమారుడు రాహుల్‌చంద్ బర్త్ డే సందర్భంగా శనివారం రూ.5వేల విలువైన నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు అందజేసి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం తొర్రూరు మండల అధ్యక్షుడు రాయిశెట్టి యాకేందర్, దళితసేన జిల్లా కార్యదర్శి మంగళపెల్లి మురళి, ఉపాధ్యాయులు సరిత, ఊర్మిళదేవి, సునీత, సంధ్యారాణి, ప్రవీణ్‌కుమార్, అశోక్‌కుమార్, మంగళపెల్లి చంద్రయ్య పాల్గొన్నారు.

లౌకిక ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 13 : లౌకిక ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. శనివారం మండలంలోని మల్యాల గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. మహనీయుల త్యాగాల వల్లే రిజర్వేషన్లు అమలవుతున్నాయన్నారు. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలన్నారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, మహేందర్, ముత్తయ్య, లింగయ్య, రమేశ్, శ్రీను పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

పాఠశాలకు బెంచీలు అందజేత

కురవి, ఏప్రిల్ 13: మండలంలోని కందికొండ ప్రాథమిక పాఠశాలకు స్థానిక బండి శంకరయ్య జ్ఞాపకార్థం మనవరాలు డాక్టర్ శ్వేత (ఎన్ఆర్ఐ), బండి సౌరవ్ రూ.లక్షా 20వేల బల్లలు, బెంచీలు శనివారం బహూకరించారు. ఈ సందర్భంగా శంకరయ్య కుమారుడు డాక్టర్ బండి విజయగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్స్ ఇచ్చారు. ఉపాధ్యాయులు వారికి శాలువాలు కప్పి సన్మానించారు. బండి జయశ్రీ, బండి విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ బీ హేమలత, పాఠశాల హెచ్ఎం లక్ష్మీదేవి, టీచర్ గోవర్ధన్, వీరస్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు బెంచీలను అందజేసిన దాతలు

అధికారులు అప్రమత్తంగా పనిచేయాలి

పార్లమెంట్ ఎన్నికల సమీక్షలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్

మహబూబాబాద్, ఏప్రిల్ 13: పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులందరూ అప్రమత్తంగా పనిచేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. ఐడీవోసీలోని కలెక్టర్ ప్రధాన సమావేశ మందిరంలో పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రత్యేక అధికారులతో కలెక్టర్ శనివారం అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా, భద్రాచలం ఏఎస్పీ, ట్రైనీ ఎస్పీలతో కలిసి సమీక్షించారు. ప్రతి పోలింగ్ కేంద్రం, కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులైన కరెంట్, ర్యాంపులు, టాయిలెట్స్, తాగునీటి పనులను పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. పోలీస్ సిబ్బంది క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, ఏఆర్ఓలు, మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ : ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, ఏప్రిల్ 13: పట్టణ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి తెలిపారు. మార్నింగ్ వాక్‌లో శనివారం డివిజన్ కేంద్రంలోని యతిరాజారావు పార్క్‌ను ఎమ్మెల్యే సందర్శించి వాకర్స్, స్థానికులతో తొర్రూరు సమస్యలపై మాట్లాడారు. పార్కులో ఏయే సౌకర్యాలు కల్పించాలో ఆరా తీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ వాసులకు ఆహ్లాదాన్ని పంచేందుకు పార్కులు దోహదపడతాయని తెలిపారు. స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన కొద్ది రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేస్తుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య, మహిపాల్‌రెడ్డి, వింజమూరి సుధాకర్, ప్రసాద్‌రెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

రైళ్లలో జనరల్ బోగీలను పెంచాలి

కురవి, ఏప్రిల్ 13: రైళ్లలో బోగీలను ఐదుకు పెంచాలని సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ కోరారు. ఈ మేరకు ప్రధాని మోదీకి ఉత్తరాలు పంపే కార్యక్రమం శనివారం మండలంలోని నేరెడలో సామాజికవేత్త కొండబత్తుల ఈశ్వర్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ రైళ్లలో జనరల్ బోగీలు పెంచాలని కోరుతూ ప్రధానికి దేశ వ్యాప్తంగా కోటి ఉత్తరాలు పంపే ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. స్థానికులు ఉత్తరాలు రాసి ప్రధానికి పోస్ట్ చేశారు. ఆలయ కమిటీ బాధ్యులు కే ఆంజనేయులు, విష్ణు, మంజూర్ అలీ, శ్రీపాల్, చందు వెంకన్న, మడ్డి నాగన్న, మడూర్ నాగభూషణం, ప్రసాద్, మహేశ్వర్, కల్పన, అరుణ, సంధ్యారాణి, మమత, సుజాత, రజిత, చంద్రయ్య, అనసూయ పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడా పోటీల్లో ఈఎంఆర్ఎస్ విద్యార్థుల ప్రతిభ

కురవి, ఏప్రిల్ 13: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులో 2022-23 విద్యాసంవత్సరంలో జరిగిన మూడో జాతీయస్థాయి ఆటల, క్రీడల పోటీల్లో పాల్గొని ప్రథమ (రూ.2వేల చొప్పున), ద్వితీయ (రూ.1,500 చొప్పున), తృతీయ (రూ.వెయ్యి చొప్పున) స్థానాల్లో నిలిచిన ఈఎంఆర్ఎస్ కురవి పాఠశాల, కళాశాలకు చెందిన 43మంది విద్యార్థి, విద్యార్థినులకు వివిధ క్రీడాంశాల్లో రూ.48,250 నగదు బహుమతి శనివారం అందించారు. అత్యధికంగా పదో తరగతి విద్యార్థిని బి.కావేరి (రూ.5,500), తొమ్మిదో తరగతి విద్యార్థి జే గౌతం (రూ.5,500) గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ సంతోష్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, పీడీ జ్యోతిని గురుకులం సెక్రటరీ సీతామహాలక్ష్మి (ఐఏఎస్), డిప్యూటీ సెక్రటరీ చంద్రశేఖర్, స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వీర్యానాయక్, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి అభినందించారు.

విద్యార్థులకు నగదు అందిస్తున్న అధ్యాపక బృందం

ఘనంగా టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

తొర్రూరు/ డోర్నకల్/ గార్ల/ గంగారం /గూడూరు, ఏప్రిల్ 13: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం జిల్లా వ్యాప్తంగా ఆ సంఘం నాయకులు నిర్వహించారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో నర్సింహాస్వామి ఉద్యమ పతాకాన్ని ఆవిష్కరించగా జిల్లా కార్యదర్శి కె.భిక్షపతి అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి టీఎస్ యూటీఎఫ్ రాజీలేని పోరాటాలు చేస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, ఇ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి,జిల్లా అధ్యక్షుడు ఎ.మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే యాకూబ్, జిల్లా కోశాధికారి కె.నాగమల్లయ్య, బాధ్యులు యు.వెంకటేశ్వర్లు, గుర్రం శేఖర్, కె.యాకయ్య, కె.వంశీకృష్ణ, ఓ.చైతన్య, జంపన్న, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, పీఎస్ స్వామి, కె.లింగరాజు, ఆర్.విజయ్‌కుమార్, చిరంజీవి, ఎండి నాగుల్ మీరా, జి.వనజ, ఎ.అజయ్, జనార్దన్, రవి, వెంకన్న, రాజన్న, ఈ.అజయ్ పాల్గొన్నారు. డోర్నకల్‌లో సీనియర్ ఉపాధ్యాయుడు వెంకటప్పయ్య జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి బండి నరసింహారావు మాట్లాడారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎండీ అబ్దుల్ అజీజ్, జిల్లా నాయకులు నామనాగేశ్వరరావు, వివేక్, మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, సీనియర్ నాయకులు కాసుమారెడ్డి, అమీన, సోమనబోయిన శ్రీనివాస్, స్వాతిక్, శకుంతల, శాంతకుమారి, హచ్చనాయక్, సీతారాములు, లక్ష్మిప్రసాద్ పాల్గొన్నారు. గార్ల మండలం కేజీబీవీలో సీనియర్ ఉపాధ్యాయుడు భద్రూనాయక్ జెండాను ఆవిష్కరించారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మాచర్ల సుందర్‌కుమార్, ఉపాధ్యక్షుడు తులసీదాసు, కార్యవర్గ సభ్యులు మధు, ఎల్లయ్య, చంద్రసింగ్, రాము, శ్రీనివాస్, అలివేలు, అనురాధ పాల్గొన్నారు. గంగారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మొల్కం వీరస్వామి జెండా ఎగురవేశారు. కేయూ ప్రొఫెసర్ ఈసం నారాయణ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ నాయకులు పెనక రామయ్య, లక్ష్మీనర్సు పాల్గొన్నారు. గూడూరు మండల కేంద్రంలో జెండావిష్కరణ చేశారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనసరి రమేశ్, మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో సంఘ బాధ్యులు రవీందర్, అనిల్, శ్రీలత, భాగ్యలక్ష్మీ, బ్రహ్మం, సూర్యనారాయణ పాల్గొన్నారు.

డోర్నకల్: మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు

గులాబీ జెండా ఎగరడం ఖాయం

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య బాలాజీనాయక్

బాలాజీనాయక్

ఇనుగుర్తి, ఏప్రిల్ 13: పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు మరోసారి ఖాయమని పార్టీ జిల్లా నాయకుడు భూక్య బాలాజీనాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే దిక్సూచిగా నిలిపిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు మరోసారి ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ గెలుపుతోనే ఢిల్లీలో తెలంగాణ గొంతుక వినిపిస్తుందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ కుట్ర రాజకీయాలను ప్రజలు నమ్మొద్దని, వారికి లోక్‌సభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

యాదవ ఉద్యోగ సంఘ కమిటీ ఎన్నిక

తొర్రూరు, ఏప్రిల్ 13: యాదవ ఉద్యోగ సంఘ వార్షిక సమావేశంలో శనివారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా కొలుపుల వీరన్న, ప్రధాన కార్యదర్శిగా మాదాస్ రాములు, కోశాధికారిగా తోట మురళిని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నియామక పత్రాన్ని అందజేస్తున్న సంఘ బాధ్యులు

వైభవంగా పార్వతీ రామలింగేశ్వర కల్యాణం

తొర్రూరు, ఏప్రిల్ 13: మాటేడులోని పార్వతీ రామలింగేశ్వర స్వామి, రాధా వేణుగోపాలస్వామి ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం రాత్రి 10.30 గంటలకు పార్వతీ రామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. సుంకరనేని సునీత-పినాకపాణి దంపతులు నూతన పంచలోహ శివపార్వతుల విగ్రహాలను ఊరేగించి దేవతామూర్తులకు కల్యాణం జరిపించి ఆలయానికి అందించారు. కన్యాదాతలు సుంకరనేని సునీత - పినాకపాణి, కలువకొలను ఝాన్సీ - నరేన్‌రాజు, దుర్గరాజు లక్ష్మి బాపేశ్వరి -రజనీకాంత్ దంపతులు వ్యవహరించారు. కల్యాణ తంతును వేద బ్రాహ్మణులు రమేశ్‌శర్మ, శివశర్మ, శ్రీనివాస్‌శర్మ, శ్యామ్, క్రాంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోలు కవిత, వేణుగోపాలచారి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి, లేగల వెంకట్‌రెడ్డి, శాంతా, సీతారాములు, ప్రవీణ్‌రెడ్డి, ప్రవీణ్ రాజు, నరసింహరెడ్డి, మహంకాళి రమేశ్, కొమరారెడ్డి, ఎస్ శ్రీనివాస్, అమృతారెడ్డి, తాళ్ల బుచ్చయ్య పాల్గొన్నారు.

18న దర్గా షరీఫ్ ఉత్సవాలు

గార్ల, ఏప్రిల్ 13: మర్రిగూడెంలోని దర్గాషరీఫ్ బాలాజీ, రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 18వ తేదీన బాలాజీ, భావుసింగ్ బాబా, రామ్‌సింగ్ బాబా భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి కాంతారావు తెలిపారు. 19న హజ్రత్ సయ్యద్ యాకుబ్ అలీ షావళి జాతర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

రైతులకు వెంటనే నగదు చెల్లించాలి

కేసముద్రం ఏప్రిల్ 13: రైతుల వద్ద పంట ఉత్పత్తులను కొనుగోలు చేసి వాయిదా పద్ధతిలో నగదు చెల్లిస్తే చర్యలు తీసుకుంటామని డీఎంఓ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో శనివారం వ్యాపారులు, రైతు సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల వద్ద సరుకులను కొనుగోలు చేసిన రోజు తేదీతో చెక్కు లేదా ఆర్టీజీఎస్ ద్వారా నగదు బదిలీ చేయాలని వ్యాపారులకు సూచించారు. క్రయవిక్రయాలు చేసిన వ్యాపారులు ప్రతి నెల 10వ తేదీలోగా మార్కెట్‌కు పన్ను చెల్లించాలన్నారు. రైతుల సరుకులను క్షుణ్ణంగా పరిశీలించాకే వ్యాపారులు టెండర్ వేయాలని, టెండర్ విడుదలైన తర్వాత కేటాయించిన ధరలను మార్చితే చర్యలు ఉంటాయన్నారు. రైతులు మక్కజొన్న, ధాన్యాన్ని కల్లాల వద్ద ఆరబెట్టిన తర్వాతే మార్కెట్‌కు తీసుకురావాలని సూచించారు. రోజూ ఉదయం 8గంటల తర్వాత వచ్చిన సరుకులను మార్కెట్లోకి అనుమతించేది లేదని, రైతులు దీన్ని గమనించాలన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, వ్యాపారులు సంకపెల్లి జనార్దన్‌రెడ్డి, ఓలం ప్రభుకిరణ్, గార్లపాటి ప్రమోద్, శ్రీరామ్ కిరణ్, చిదురాల వసంతరావు, శుభోదయం రమేశ్, మార్కెట్ కార్యదర్శులు అమరలింగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం